



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
మార్చి 30, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## మయన్మార్‌లో వరుస భూకంపాలు

**భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు**

**ఇప్పటికే వేయి దాటిన మృతుల సంఖ్య**

**ముమ్మరంగా సహాయక చర్యలు**

**భారత్ సాయం అందచేత.. ఆపరేషన్ బ్రహ్మాగా నామకరణం**

న్యూఢిల్లీ,మార్చి29 : మయన్మార్, థాయ్ లాండ్‌లో సంభ వించిన భూకంపం తీవ్ర వి షాదాన్ని మిగలల్చింది. మయ న్మార్‌లో మ రోమారు శనివారం భూకంపం సంభవిం చడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600 మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుది పేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవ ధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకంపనలతో మయన్మార్, థాయ్ దేశాలు వణికిపో యాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమ య్యాయి. ఈ విపత్తులో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయ న్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావిత మైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ

(మిగతా 2వ పేజీలో)

## సన్నబియ్యం సంబురానికి
# సర్వం సిద్ధం



రాష్ట్రంలో పేదల ఇంట నిజమైన ఉగాది వేడుకలు

ప్రారంభం కానున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం

హుజూర్‌నగర్‌లో ప్రారంభించనున్న సిఎం రేవంత్

దేశంలోనే ఇది తొలిసారి 89.73లక్షల రేషన్ కార్డుదారులకులబ్ధి గ్రామాలకు చేరుకున్న సన్నబియ్యం

ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**రాష్ట్రంలో ఈ ఏడాది ఉగాది పండగ చరిత్రపుటల్లో లిఖించదగ్గ రోజుగా నిలువనున్నది. దేశంలోనే తొలిసారిగా పేద ప్రజల ఆహారభద్రతకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టనున్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలతో పాటు మధ్యతరగతి ప్రజలకు ఆహార భద్రత కల్పించాలన్న కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ కలను రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చి కల సాకారం చేయబోతుంది**

హైదరాబాద్ : చౌక ధరల దుకాణాలలో ఉచితంగా సన్న బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులు పప్పు, ఉప్పు, ఆయిల్ వంటి వాటిని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. అంతే కాకుండా రేషన్ డీలర్ల కమిషన్ పెంపుదలకు ప్రయత్నిస్తున్నది. ఈ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా మూడు కోట్ల పది లక్షల మంది లబ్దిదారులకు నేరుగా ప్రయోజనం కలుగుతుంది. రాష్ట్ర జనాభాలో సుమారు 84 శాతం ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం లబ్ది చేకూరుతుంది.

**పేదల ఆహార భద్రతకు పెద్దపీట: మంత్రి ఉత్తమ్**

రాష్ట్రంలోని పేద ప్రజల ఆహార భద్రతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సూర్యాపేట జిల్లా, హుజూర్‌నగర్‌లోని రాజీవ్ గాంధీ ప్రాంగణం వేదికగా ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగసభ, సన్నబియ్యం పంపిణీ ఏర్పాట్లను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్‌కార్డు కలిగి ఉండి అర్హులైన పేదలందరికీ దేశంలో ఎక్కడా లేనివిధంగా తమ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ పథకానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టనున్నట్టు తెలిపారు. దొడ్డుబియ్యం తినేందుకు ప్రజలు అనాసక్తత కనపరచడంతో పాటు దళారులకు అమ్ముకోవడం వలన పక్కదారి పడుతున్నాయని అన్నారు. వీటన్నింటినీ అధ్యయనం చేసి

(మిగతా 2వ పేజీలో)



### ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు

::: ప్రధాని మోడీకి రాహుల్ లేఖ



### రెండురోజుల్లో రైతు భరోసా నిధులు జమ

ఖమ్మంలో వ్యవసాయమంత్రి తుమ్మల వెల్లడి



### ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులకు వెసలుబాటు

31న పనిచేయనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

## తెలంగాణ విద్యుత్ చరిత్రలో చారిత్రాత్మకమైన ఘట్టం

పునరుత్పాదక ఇంధన రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలుపుతాం

హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో 22 జల విద్యుత్ ప్రాజెక్ట్ ల నిర్మాణానికి సిద్ధం

విద్యుత్ వనరుల విస్తరణ, గ్రీన్ పవర్ లక్ష్యసాధనలో హిమాచల్ ఒప్పందం ముందడుగు

జల విద్యుత్ తో విశ్వసనీయత, ఆర్థికంగా మేలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్ : ఇతర రాష్ట్రాల్లో విద్యుత్ ఉత్పతి ప్లాంట్ల ఏర్పాటుతో తెలంగాణ రాష్ట్రం కొత్త చరిత్ర సృష్టించింది. బిల్ ఓన్ ఆపరేట్ ట్రాన్స్ ఫర్ విధానంలో ఉత్తర భారత దేశంలోని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో 22 జల విద్యుత్ ప్రాజెక్ట్ ల నిర్మాణానికి సిద్ధమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం సిమ్లా లో తెలంగాణ ప్రభుత్వం, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుక్కు, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో ఈ అవగాహన ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ విద్యుత్ సంస్థలు,

(మిగతా 2వ పేజీలో)



### పాతబస్తీలో రంజాన్ సందడి

జోరుగా షాపింగ్ చేసిన ప్రజలు

రాత్రిపూట వెలుగులో షాపంగ్ మజా

### అర్ధరాత్రి వరకు మెట్రో సర్వీసులు





### బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలి

నాడు బీసీలకు బీఆర్ఎస్ పెద్దపీట.. పలు ఉన్నత స్థానాలు

మోసం చేస్తే గుణపాఠం తప్పదు: కవిత

## నెత్తురోడిన బస్తర్

**సుక్మా, బీజాపూర్ జిల్లాల్లో రెండు భారీ ఎన్‌కౌంటర్లు, 18 మంది మావోయిస్టుల మృతి**

**మృతుల్లో 11 మంది మహిళా మావోయిస్టులు, ఇద్దరు జవాన్లకు గాయాలు %అ% బీజాపూర్ జిల్లాలో ఇద్దరు మృతి**



యాదాద్రి జిల్లా ప్రజలకు
విశ్వావాసు నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు విశ్వావాసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు కొత్తదనాన్ని, తనతో తీసుకువచ్చే ఉగాది కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుంది. ఈ సంవత్సరం అందరి జీవితాల్లో అమితమైన సంతోషాన్ని, శ్రేయస్సుని నింపాలని ఆకాంక్షిస్తు ఈ ఉగాది పండుగ మీ అందరి జీవితాలతో అన్ని అంశాలలో సంతోషాన్ని తీసుకువస్తుందని ఆశిస్తూ మీ
డాక్టర్ ర్యాకల శ్రీనివాస్





తెలంగాణ రాష్ట్ర ప్రజలకు
విశ్వావాసు నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు విశ్వావాసు నామ సంవత్సర ఉగాది శు భాకాంక్షలు తెలిపారు కొత్తదనాన్ని, తనతో తీసుకువచ్చే ఉగాది కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుంది. ఈ సంవత్సరం అందరి జీవితాల్లో అమితమైన సంతోషాన్ని, శ్రేయస్సుని నింపాలని ఆకాంక్షిస్తు ఈ ఉగాది పండుగ మీ అందరి జీవితాలతో అన్ని అంశాలలో సంతోషాన్ని తీసుకువస్తుందని ఆశిస్తూ మీ స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్





తెలంగాణ రాష్ట్ర ప్రజలకు
విశ్వావాసు నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్

యాదాద్రి
వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు విశ్వావాసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు కొత్తదనాన్ని, తనతో తీసుకువచ్చే ఉగాది కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుంది. ఈ సంవత్సరం అందరి జీవితాల్లో అమితమైన సంతోషాన్ని, శ్రేయస్సుని నింపాలని ఆకాంక్షిస్తు ఈ ఉగాది పండుగ మీ అందరి జీవితాలతో అన్ని అంశాలలో సంతోషాన్ని తీసుకువస్తుందని ఆశిస్తూ మీ బద్దం ధనుంజయ్ గౌడ్




# ఆరోన్ హాస్పిటల్‌ను సీజ్ చేసిన రంగారెడ్డి డిఎంహెచ్‌ఓ

- నకిలీ రెంటల్ డీడ్ సమర్పించిన ఆరోన్ హాస్పిటల్ యాజమాన్యం
- విచారణ జరిపి ఆస్పత్రి సీజ్ చేసిన జిల్లా వైద్యాధికారి
- అలాగే నకిలీ ఆర్ ఎంపీలపై పోలీసులకు ఫిర్యాదు... క్లినిక్‌లు సీజ్





రంగా రెడ్డి జిల్లా ప్రతినిధి – వార్త మిర్రర్ : రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గండిపేట్ మండలం నార్సింగిలోని ఆరోన్ హాస్పిటల్ ను నేడు సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అరోన్ హాస్పిటల్ యాజమాన్యం, ఆసుపత్రి పర్మిషన్ రెన్యువల్ కొరకు సమర్పించిన డాక్యుమెంట్లలో రెంటల్ డీడ్ ఫోర్జరీ డాక్యుమెంట్ గా విచారణలో తేలిందన్నారు. బిల్డింగ్ యజమాని ఆసుపత్రి వారు సమర్పించిన రెంటల్ డీడ్ నకిలీదని ఫిర్యాదు చేశారని తెలిపారు. అందుకే ఆసుపత్రికి ఉన్న అనుమతులను తేదీ 19.3. 2025 నాడు రద్దు చేసినట్లుగా తెలిపారు . రద్దు చేసిన అనంతరం అనుమతులు తిరిగి పొందెంతవరకు ఆసుపత్రిని మూసి ఉంచాల్సిందిగా నోటీసులు జారీ చేశామన్నారు. ఆసుపత్రి యజమాన్యం వారు ఆసుపత్రిని మూసివేయకుండా కొనసాగిస్తున్నందున నేడు ఆసుపత్రిని సీజ్ చేసినట్లు వివరించారు . ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తనిఖీలలో ఐదుగురు ఆర్ఎంపీలను నకిలీ వైద్యులుగా గుర్తించి పోలీస్ కేసులు నమోదు చేశామన్నారు . ఈ ఆర్ఎంపీలపై పోలీస్ కేసులు నమోదైనప్పటికిని క్లినిక్ లు కొనసాగిస్తున్నందున 1) వెంకటేశ్వర క్లినిక్ మార్తాండ నగర్ , న్యూ హఫీస్ పేట్, కొండాపూర్ 2) శ్రీ సాయి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, ప్రేమ్ నగర్, బి బ్లాక్ , న్యూ హఫీస్ పేట్, కొండాపూర్ 3) కవిత ఫస్ట్ ఎయిడ్ సెంటర్, మార్తాండ నగర్, న్యూ ఆఫీస్ పేట్, కొండాపూర్ 4) రెహమానీయా క్లినిక్, గణేష్ మండపం దగ్గర, న్యూ హఫీస్ పేట్ 5) కిరణ్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, SBI బ్యాంక్ ఎదురుగా మదీనాగూడ . పై ఐదు క్లినిక్ లు కూడా ఎలాంటి అనుమతులు, అర్హతలు లేకుండా క్లినికల్ కొనసాగిస్తున్నందున క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టము– 2010 ప్రకారం సీజ్ చేశామన్నారు .

# తెలంగాణ విద్యుత్ చరిత్రలో చారిత్రాత్మకమైన ఘట్టం

హిమాచల్ ప్రదేశ్ లోని రెండు ప్రధాన హైడ్రో పవర్ ప్రాజెక్టులైన సెలి (400 మెగావాట్లు) మియార్ (120 మెగావాట్లు) అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా పొందే విద్యుత్ తెలంగాణ రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ప్రకారం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడనుంది. 'తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాల మధ్య విద్యుత్ ఉత్పత్తి పై అవగాహన ఒప్పందంలో సెలి (400 మెగావాట్లు), మియార్ (120 మెగావాట్లు, జల విద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధిలో తెలంగాణ భాగస్వామ్యం ఉంటుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ 2025 ప్రకారం 2030 నాటికి 20,000 మెగావాట్లు, 2035 నాటికి 40,000 మెగావాట్లు పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యం లక్ష్యంగా నిర్ణయించారు. హిమాచల్ జలవనరుల వినియోగం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ఖర్చుతో, విశ్వసనీయమైన, పర్యావరణ హిత విద్యుత్ సరఫరా ఉంటుంది. హైడ్రో విద్యుత్ ఉత్పత్తి వ్యయం తక్కువ, థర్మల్ పవర్ తో పోల్చినపుడు మరింత ఆర్థికంగా కనిపిస్తుంది. హిమాచల్‌లో సంవత్సరానికి 9–10 నెలలు హైడ్రో పవర్ ఉత్పత్తికి అనుకూల వాతావరణం ఉంది. ప్రాజెక్టులను తెలంగాణ జెన్కో నామినేషన్ పద్ధతిలో చేపడుతుంది. ఇది అంతర్రాష్ట్ర విద్యుత్ సహకారానికి గొప్ప ఉదాహరణ. ఈ ఒప్పందం తెలంగాణ–హిమాచల్ మధ్య బలమైన సంబంధాలకు ప్రతిబింబం అని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ విధానం విద్యుత్ భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా సాగుతోందన్నారు. పునరుత్పాదక ఇంధన రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు మా కృషి సాగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని, విద్యుత్ వనరుల విస్తరణకు, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్ తో 520 మెగావాట్ల హైడల్ విద్యుత్ ఒప్పందం చేసుకోవడం గొప్ప ముందడుగు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు భద్రతను పెంచుకునే అంశానికి కట్టుబడి ఉందని తెలిపారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ప్రతిపాదిత ప్రాజెక్టులు సెలి (400 మెగావాట్లు), మేయర్ (120 మెగావాట్లు) స్వచ్ఛమైన, ఆర్థికంగా మేలైన, విశ్వసనీయమైన విద్యుత్తును పొందడంలో ఉపకరిస్తాయని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. జల విద్యుత్తు అత్యంత విశ్వసనీయమైన గ్రీన్ పవర్. థర్మల్ పవర్ తో పోల్చినప్పుడు హైడల్ పవర్ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుంది. థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ప్రతి సంవత్సరం పెరుగుతూ ఉండగా హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తుందని వివరించారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖి, జెన్కో హైడల్ డైరెక్టర్ సచ్చిదానంద, హిమాచల్ ప్రదేశ్ ఎనర్జీ డైరెక్టర్ రాకేష్ ప్రజాపతి, హిమాచల్ ప్రదేశ్ స్పెషల్ సెక్రటరీ ఎనర్జీ అరిందం చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# మయన్మార్‌లో వరుస భూకంపాలు

భారీగానే ఉంది. తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1,000 దాటింది. మయన్మార్‌లో కనీసం 1002 మంది మరణించినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. మరో, 2376 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. శిథిలాల తొలగింపు తరవాత మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. బ్యాంకాక్ లో 10 మంది మరణించగా.. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. అయితే రెండు దేశాల్లో మరణాల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉన్నదని అమెరికా ఏజెన్సీ అంచనావేసింది. భూకంపం కారణంగా కూలిన 30 అంతస్థుల భవంతి కింద మరో 43 మంది చిక్కుకుపోయారు. వీరిని వెలికి తీసేందుకు సహాయకచర్యలు జరుగుతున్నాయి. అయితే మయన్మార్‌లో భూకంపం సంభవించిన వెంటనే ప్రధాన నరేంద్ర మోదీ ఆ దేశాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే భారత్ నుంచి ఆ దేశానికి సహాయపు సామాగ్రిని విమానంలో పంపించారు. భూవిలయంతో వణికిపోయిన మయన్మార్‌ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి. శుక్రవారం అత్యంత తీవ్రతతో పలుసార్లు కంపించగా.. శనివారం కూడా ప్రకంపనలు వస్తున్నాయి. ఉదయం 11.53 సమయంలో 4.3తీవ్రతతో భూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి, తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు– భారత్‌లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. భూకంప బాధిత దేశాన్ని ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం తమవంతు సాయాన్ని పంపిస్తున్న సమయంలో తాజా ప్రకంపనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. మయన్మార్‌లోని ఓ ప్రాంతంలో భూకంపం తర్వాత భూమిలో నుంచి నీళ్లు ఉబికి వస్తుండటం విస్మయానికి గురిచేసింది. ఒక్కోసారి వందల అడుగులు బోరు వేసినా దొరకని నీళ్లు భూకంపం దెబ్బకు పొంగుకుంటూ వస్తున్నాయని ఈ వీడియో చూసిన వాళ్లంతా నోరెళ్లబెట్టారు. అయితే.. భూకంపం వల్ల వాటర్ లైన్స్ పగిలిపోయి ఇలా అయి ఉండొచ్చని.. అంతేతప్ప ఇవి భూమి లోపల నుంచి వస్తున్న నీళ్లు కావని ఎక్కువ మంది నెటిజన్లు అభిప్రాయపడ్డారు. భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా భూకంపాలు సంభవిస్తుంటాయి. నేపాల్, టిబెట్, భూటాన్, చైనాలోని ఎత్తైన ప్రాంతాలపై దీని ప్రభావం ఉంటుంది. భవిష్యత్‌లోనూ భూకంప ప్రమాదాలు పొంచి ఉన్నాయని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. పలుచోట్ల ఎత్తైన ఆలయాలు, గోపురాలు కుప్పకూలాయి. మండాలెలో ఇర్రవడ్డీ నదిపై ఉన్న అతి పురాతన అవా బ్రిడ్జి కూలిపోయింది. ప్రకృతి విలయంతో వణికిన మయన్మార్, థాయ్‌లాండ్‌లను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే భారత్.. 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 40 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు–, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని కూడా పంపించింది. అటు–అమెరికా, ఇండోనేషియా, చైనాలు కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి.

# బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలి

## మోసం చేస్తే గుణపాఠం తప్పదు : కవిత



హైదరాబాద్, మార్చి29 : బీసీల రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కామారెడ్డిలో శనివారం బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. గ్రామాల వారీగా కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అన్నారు. ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ తమ పోరాటం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారని అన్నారు. కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని చెప్పారు. బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవిని ఇచ్చామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని ఉద్ఘాటించారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవి ఎప్పుడూ బీసీలకు దక్కలేదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. మొట్టమొదటి సారిగా రవీందర్ యాదవ్‌ను కేసీఆర్ వీసీగా నియమించారని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. అడ్వొకేట్ జనరల్‌గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్‌ను నియమించిన ఘనత కేసీఆర్‌దని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చిందని.. దాంతో తెలంగాణలో రిజర్వేషన్లు 54 శాతం అమలవుతున్నాయని



## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన రాచకొండ కమిషనర్

### - విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలి ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలి.. సిపి సుధీర్ బాబు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ ఈ రోజు పదవీ విరమణ పొందిన స్పెషల్ బ్రాంచ్ ఎస్సై పి. అచ్చయ్య, ఉప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ అక్బర్ షరీఫ్, సిఏఆర్ అంబర్పేట్ ఏఆర్ఎస్ఐ రవికుమార్, భువనగిరి హెడ్ క్వార్టర్ ఏఆర్ఎస్ఐ జి సౌభాగ్య రావు మరియు వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ యం.అంజయ్య లకు సీపీ సుధీర్ బాబు, ఐపీఎస్ రాచకొండ కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూపోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ మరియు ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందే అధికారులు మరియు సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి స్పెషల్ బ్రాంచ్ నరసింహారెడ్డి, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, ఏ సి పి స్పెషల్ బ్రాంచ్ రవీందర్ రెడ్డి, సి ఏ ఓ అకౌంట్స్ శ్రీమతి సుగుణ, సి ఏ ఓ అడ్మిన్ పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సి హెచ్. భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి, పోలీస్ కో ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు టేకుల రవీంద్ర రెడ్డి,బి.సువర్ణ తదితరులు పాల్గొన్నారు.




## బాబు జగ్జీవన్ రావ్ , పూలే, అంబేద్కర్ జయంతి సభలను జయప్రదం చేయాలి

మిర్యాలగూడ, మార్చ్29:-( వార్త మిర్రర్) ఏప్రిల్ నెలలో మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహించాలని దళిత సంఘాల నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే బిసి భవన్ లో జరిగిన ఐక్య దళిత సంఘాల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏప్రిల్ 5న మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రావ్ జయంతి, 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సభలను జయప్రదం చేయాలని ప్రజలకు దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాలు ఘనంగా సన్మానించాలని దళిత సంఘాల నాయకులు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ కు వినతిపత్రం సమర్పించి కోరారు. కార్యక్రమంలో తాళ్లపల్లి రవి, మచ్చ ఏడుకొండలు తలకొప్పుల సైదులు, బొప్పని నాగేష్, పుట్టల దినేష్ వజ్రగిరి అంజయ్య, మారం శ్రీనివాస్, నాగభూషణం, మడుపు శ్రీను, సంద్ర నాగరాజ్, తిరుమలగిరి అంజి, బెన్నీ, ఇమ్మానియేల్, ఈశ్వరచారి, మహేష్ గౌడ్, పూసల సత్యనారాయణ, కాశీ, కిరణ్ పాల్గొన్నారు




## ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 29 ... మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పాలిటెక్నిక్ కాలేజీలో ఏర్పాటు చేసిన డిగ్రీ కాలేజ్ నాలుగో వార్షికోత్సవ కార్యక్రమంలో లిమాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రస్తావించారు. ఆమె మాటల్లో, ప్రతి విద్యార్థి ఆర్థిక పరిస్థితులు ఎంతగానో ప్రభావితం చేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఉచిత విద్య అందించడం ద్వారా సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య విధానాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపనతో ప్రాంతీయ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే కాకుండా, విద్యార్థతలను అభివృద్ధి చేయడానికి ఇది గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో విజయం సాధించేందుకు ఈ కళాశాల మరింత తోడ్పడాలని ఆకాంక్షించారు. ఉచిత విద్యను అందించేందుకు తీసుకున్న చర్యలు, విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడమే కాకుండా, సమాజ అభివృద్ధికి పునాది వేస్తాయని ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ రాజకుమార్, అధ్యాపకులు, మాజీ కార్పొరేటర్లు సుర్ణగంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ చోటు కల్పించాలి

### గిరిజనులు, బడుగు బలహీన వర్గాలు ఎక్కువ శాతం ఉన్న వెనుకబడిన నియోజకవర్గం

### నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే బాలు నాయక్ మంత్రి పదవి ఇవ్వాలి

### దేవరకొండ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఏకుల వెంకటయ్య



దేవరకొండ మార్చి 29 వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్రంలోనే వెనుకబడిన-దేవరకొండ నియోజకవర్గంలో గిరిజనులు, బడుగు బలహీన వర్గాలు ఎక్కువ శాతం ఉన్న దేవరకొండ ప్రాంతానికి త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే బాలు నాయక్ మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏకుల వెంకటయ్య ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఎల్ బి సి పూర్తి కావాలన్న డిండి ఎత్తిపోతల పథకం త్వరితగతిన పూర్తి చేయాలన్న బాలు నాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గంలో గిరిజన తెగలకు చెందిన, కోయ సామాజిక వర్గానికి చెందిన, లంబాడి సామాజిక వర్గానికి చెందిన గిరిజనులు ఎక్కువ శాతం ఉన్నారు అని లంబాడి సామాజిక వర్గానికి చెందిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కి రాబోయే మంత్రి వర్గ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రజాసేవకుడిగా పనిచేసి ఎమ్మెల్యేగా నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ గా శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచిన బాలునాయక్ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవకుడిగా పని చేస్తున్నారు. ప్రజా సంఘాలలో సభ్యుడిగా ఎంతో అనుభవం కలిగిన ప్రజా నాయకుడు తాను పదవుల్లో ఉన్న సమయంలో ఎలాంటి పొరపాటు



చేయని నిజాయితీ పరుడుగా అన్ని పదవులు నిర్వహించిన ఎమ్మెల్యే బాలునాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన కోరారు. దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తరఫున నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రజల మనిషి నిరంతరం ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తిత్వం కలిగిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం మంత్రివర్గంలో చోటు కల్పించి వెనుకబడిన ప్రాంతమైన దేవరకొండ అభివృద్ధి పదంలో నడిపించుటకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్యే బాలు నాయక్ మంత్రి పదవి ఇవ్వాలని వారిని దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏకుల వెంకటయ్య కోరారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 29చందుర్తి మండలంలోని జోగాపూర్ గ్రామానికి చెందిన మహేందర్ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా శనివారం దుబాయ్ ఫోర్స్ 10 కంపెనీ గ్రూపు సభ్యులు కలిసి జమ చేసిన రూ.10,500 లను జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన తోకల రవీందర్, మృతుడు మహేందర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దుబాయిలో మహేందర్ మేము ఓకే కంపెనీలో పనిచేసే వారమని, దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని, వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కష్టాల్లో ఉన్న దుబాయ్ ఫోర్స్ 10 కంపెనీ గ్రూపు సభ్యుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.




## ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 29

దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆశయ సాధనకు కృషి చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అడ్ హక్ కమిటీ సభ్యులు సోమ నారాయణరెడ్డి అన్నారు. శనివారం రాయికల్ పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ జెండా ఆవిష్కరించి తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని పెట్టిన తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి రావడం జరిగిందని కొనియాడారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, గృహ నిర్మాణాలు, జనతా వస్త్రాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. నేటికీ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల హృదయాలలో స్థిర స్థాయిగా నిలిచి ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోర గణేష్, బొల్లారం రాజేశం, గోనె భూమేశ్వర్, నామని లక్ష్మీ నర్సయ్య, మహమ్మద్ సాహెబ్ హుస్సేన్, కల్లెడ రాజారెడ్డి, ఎండి మున్వర్, సిహెచ్ కాశీరాం, బద్దం శేఖర్, యూనిస్ ఖాన్, కొత్తపెల్లి హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.



## నాగారం శ్రీ ఆంజనేయ స్వామిగుడి కి వాటర్ ప్యూరిఫైడ్ అందజేత

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 29

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని నాగారం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో మంచినీటి వాటర్ ప్యూరిఫైడ్ ను భక్తులకు మాచర్ల హరిదాస్ అంద చేయడం జరిగింది. దాత కుమారుడు రాజశేఖర్ ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఈ.వో విక్రమ్ కుమార్ గౌడ్, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, ధర్మకర్తలు రాయిల్ల ప్రభాకర్, సందెల గణేష్, ఓజ్జెల రాజరెడ్డి, కల్లెడ రాజు, సిర్పా మణిదీప్, నోముల జ్యోతి, రాజేందర్, ఆలయ అర్చకులు భరత్ శర్మ ఆలయ సిబ్బంది హేమాద్రి మరియు భక్తులు పాల్గొన్నారు.



## సి.డి.యం.ఏ డైరెక్టర్ టి.కే శ్రీదేవికి వినతిపత్రం సమర్పించిన్న బిఆర్ఎస్ నాయకులు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 29 ...

మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారీగా పెరిగిన ఆస్తి పన్నులను తగ్గించాలని కోరుతూ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లొల్ల సబితా ఇంద్రా రెడ్డి ఆదేశానుసారం మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో సి.డి.యం.ఏ కార్యాలయంలో డైరెక్టర్ టి.కే శ్రీదేవికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం కామేష్ రెడ్డి మాట్లాడుతూ ఇది వరకే మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి లేఖ తేదీ 14/02/2025 ప్రకారం సి.డి.యం.ఏ నుండి వివరాలు పంపుటకు మీర్పేట్ కార్పొరేషన్ కమీషనర్ కి లెటర్ వచ్చింది త్వరలో మన టాక్స్ సమస్య తిరనుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.ఆర్.యస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు బొక్క రాజేందర్ రెడ్డి, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, సిద్దల బీరప్ప,సిద్ధాల పద్మ అంజయ్య, రాజ్ కుమార్,కోఆప్షన్ సభ్యులు రజాక్, బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జటావత్ శ్రీనివాస్ నాయక్, కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు జమాల్ పూర్ సునీత బాలారాజ్, ఉపాధ్యక్షురాలు విజయ లక్ష్మి, శిశుపాల్ రెడ్డి,పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిరూరు బాల్ రాజ్,జగల్ రెడ్డి, ,హేము నాయక్,,పంతంగి మాధవి,లలిత జగన్,అవినాష్, మదారి రమేష్ దయానంద్ ముదిరాజ్, బలరాం, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి సింగం రాజు,బిందు ఇతర పార్టీ నాయకులు, నాయకరాలు పాల్గొన్న రు.



## మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్ కు జన్మదిన అభినందనలు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ భువనగిరి మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కేశవపట్నం రమేష్ గారి జన్మదిన సందర్భంగా తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపాన జిల్లా బిఆర్ఎస్ నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులతో ప్రజా ప్రతినిధిగా మరిన్ని అవకాశాలు పొందాలని, ప్రజలకు సేవ చేసే అవకాశాలు అందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు



## శ్రీ తుల్జాభవానీ మాతా ఆశీస్సులు అందరికీ ఉండాలి.

### - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి మాడుగుల మార్చ్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి:-మాడుగుల మండలం కాట్రగాని తండాశ్రీ తుల్జాభవాని మాత ఆలయంలో తాండావాసులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డితుల్జాభవానీ మాత ఆశీస్సులతో తండావాసులందరు పాడి పంటలతో,సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూఆ తదుపరి తండాలో ఏర్పాటు చేసిన శోభాయాత్రలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలోతండా మాజీ సర్పంచ్ హంసిరాంలాల్ నాయక్,తండావాసులు నరసింహ, దేవు,రాములు,అమర్ సింగ్,రవీంద్ర,యువజన నాయకులు పవన్,హరి,రాజు మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నాగిళ్ళ శివ తదితరులు పాల్గొన్నారు



## వాణికేశ్వరి నగర్ బస్తీలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 29.... తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తార్నాక మాణికేశ్వరి నగర్ లో తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడపల్లి హరీష్ ముఖ్యఅతిది హాజరై మాట్లాడుతు గత 43 సంవత్సరాల క్రితం అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద ప్రజలకు కూడు గూడు గుడ్డ అనే నినాదంతో పార్టీని బలోపేతం చేసి తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చి దేశ చరిత్రలో చరిత్ర సృష్టించారని హరీష్ అన్నారు ఈ కార్యక్రమంలో గండికోట విజయ్ మాట్లాడుతూ 1995లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయినా తరువాత హైటెక్ సిటీ ,ఎయిర్పోర్ట్ ,ఔటర్ రింగ్ రోడ్ ప్లాంట్ అత్యాధునిక నగరాన్ని సైబరాబాద్ నిర్మించి ఐటి డెవలప్మెంట్ చేసి చిరస్థాయిగా తెలుగు ప్రజలలో తెలుగుదేశం పార్టీని నిలిపారని ఇకముందు తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పూర్వైభవాన్ని సంతరించు కుంటుందని అభివర్ణించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలకుంట బుచ్చయ్యా ,రాష్ట్ర ఎస్ సి సెల్ నాయకులు సురేష్ బాబు ( బొట్టు సురేష్ ),సహాదేవ , నాసర్,ప్రభాకర్,రాము,మహేష్,నరసింహ,బాలాజీ,గోపి,గుణ ,గిరిబాబు, నితీష్ ,రాజేష్, శ్రీను, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. ?

## తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకువస్తాం... వల్లారపు శ్రీనివాస్.





సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 29... తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ్వాన్ని పురస్కరించుకొని సీతఫలమండీ డివిజన్ తెదేపా అధ్యక్షుడు జి వి క్రిష్ణ నామాలగుండు కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా తెదేపా వ్యవస్థాపకులు మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్ టి ఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ, తెదేపా సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ విచ్చేసారు. నందమూరి రామకృష్ణ పార్టీ పతకావిష్కరణ చేసి, కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, నాయకురాళ్లకు తినిపించారు. ఈ సందర్భంగా నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ,అన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ప్రాంతాలు వేరైనా తెలుగువారి అంతరంగం ఒక్కటేనని చాటిన వ్యక్తి ఎన్ టి ఆర్ అన్నారు. తెలుగుదేశం గడ్డను అభివృద్ధి వైపు నడిపేందుకు పుట్టిన పార్టీ తెలుగుదేశం అని, కార్యకర్తల పార్టీ అంటేనే తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు.తెదేపా ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూసికింద్రాబాద్ లో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావడమే పరమావధిగా పనిచేస్తామని అన్నారు.తెదేపా కోసం అంకితభావంతో పనిచేసే నాయకులు కార్యకర్తలు పుష్కళంగా ఉన్నారని వారి సహకారంతో పార్టీని మరింత బలోపేతంచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అక్షరా కళ భారతి సాహిత్య,సంస్కృతిక సంస్థ 31వ వార్షికోత్సవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 29శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నేల తల్లిని కాపాడుదాం.సహజ వనరులను సంరక్షించుదాం అనే అంశంపై పద్య,వచన,వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలో పాల్గొన్న వారికి చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు.ఈ పోటీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామానికి చెందిన దబ్బటి శేఖర్ ప్రోత్సాహక బహుమతి సాధించిన శుభ సందర్భంగా బాసర,( ఐ.ఐ. ఐ.టి ) వైస్ ఛాన్సలర్ అలిసేరి గోవర్ధన్ ,అక్షర కళాభారతి సాహిత్య, సంస్కృతిక సంస్థ ప్రధాన కార్యదర్శి బడుగు శ్రీరాములు చేతుల మీదుగా దబ్బటి శేఖర్ కు ఘనంగా సన్మానం చేసి అభినందిస్తూ మెమెంటో,ప్రశంసా పత్రం అందజేశారు.ఈ సందర్భం గా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ అక్షర కళాభారతి సాహిత్య సంస్కృతిక సంస్థ కి ఉగాది ని పురస్కరించుకొని ఇలాంటివి కార్యక్రమాలు చేస్తున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అక్షర కళాభారతి సాహిత్య సంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ళ విఠలాచార్య,అధ్యక్షులు సత్తయ్య,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 29చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 14వ వార్డ్ లో గల వేలకుర్తి గోవింద్ చారి కి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసు తో వచ్చిన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 42500/- వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తాజా మాజీ కౌన్సిలర్ సందగాళ్ళ విజయ- సతీష్ గౌడ్ చేతుల మీదగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తండా లక్ష్మమ్మ,సప్పిడి యాదమ్మ,విజయ, ధనమ్మ,సరిత, రేణుక,ఝాన్సీ,పారిజాతం, మమత, అండాలు, శాంతి, పాల్గొన్నారు.,

# తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 29

చౌటుప్పల్ మండలం కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను కుందారపు కృష్ణమాచారి అధ్యక్షులు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఆవిష్కరించినారు. అనంతరము కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహమునకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. తెలుగుదేశం పార్టీ 43వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో కేకులు కట్ చేసి స్వీట్లను పంచడమైనది.అధ్యక్షులుగా బడుగు లక్ష్మయ్య మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో కృష్ణమాచారి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29వ తేదీన స్వర్గీయ నందమూరి తారక రామారావు చేతుల మీదుగా నిర్మాణము జరిగింది.తెలుగుదేశం పార్టీ 9 నెలలోనే ప్రభుత్వంలోకి తీసుకొచ్చిన ఘనత అన్న ఎన్టీ రామారావు గారిది. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని కొనియాడినారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలబెట్టి గెలిపించుకోవాలని కోరినారు. అనంతరము ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్యగారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో సభ్యత్వ పెద్ద ఎత్తున చేపించిన కార్యకర్తలను నాయకులను అభినందించనైనది మునుగోడు నియోజకవర్గం భువనగిరి పార్లమెంట్ లో సభ్యత్వ నమోదు రెండవ స్థానంలో నిలిచినది అలాగే తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గాల్లో పొందవ 19వ స్థానంలో దక్కించుకున్నది కావున ప్రతి ఒక్క కార్యకర్తలకు మనస్ఫూర్తిగా మరొకసారి అభినందనలు తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో నల్ల పర్వతాలు యాదవ్, వర్కాల వెంకటేష్ గౌడ్,



గుమ్మడి అంజిరెడ్డి,మారగోని అశోక్ గౌడ్,ఎట్ల రామిరెడ్డి,తడక కోటేశ్వర్,గుర్రం నరసింహ, నూనె వెంకటేశం,ఉపేంద్ర చారి,ముత్యాల పాపిరెడ్డి,యాట వెంకటేశం,సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, బోసి నరసింహ, దాచేపల్లి శ్రీమన్నారాయణ, గుర్రం యాదగిరి,ఆకుల శంకరయ్య,ఎర్ర అశోక్, తదితరులు పాల్గొన్నారు

# విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 29జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని స్థానిక విశ్వశాంతి పాఠశాల లో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల యాజమాన్యం వారు ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థినీ విద్యార్థులందరికీ అందజేశారు. ఉగాది అంటే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ, తెలుగు సంవత్సరాది. తెలుగు సంవత్సరం ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. కాబట్టి ఇది తెలుగు వారి పండుగగా గుర్తింపు తెచ్చుకుంది. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఈ పర్విదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ నూతన సంవత్సరంలో రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకొని గ్రహశాంతులు లాంటివి జరిపించుకొని సుఖంగా ఉండేందుకు పంచంగ శ్రవణాన్ని చేస్తారు. పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ పచ్చడిలో ఉన్న ఆరు రుచులు మనిషిలోని ఆరు అనుభూతులను తెలియజేస్తుంది. ఉగాదిలో 'ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైనదినమే ఉగాది. యుగం అనగా 'ద్వయంబీ లేదా 'జంట' అని అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా.. ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది.చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఆ విధాత ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు. సోమకుడు వేదాలను తస్కరించిన కారణంగా మత్స్యావతారం ధరించిన విష్ణువు అతడిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణప్రతీతి. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మ దేవుడు సృష్టిని సృష్టించాడని అంటారు. అంటే కాలగణాన్ని



గ్రహ, నక్షత్ర, రుతు, మాస, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఆ రోజు వర్తింపజేస్తాడని నమ్మకం. అంతేకాకుండా వసంత రుతువు కూడా ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. అందుకే నూతన జీవితానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారు. అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్ , రంజిత్, షారు, రజిత సంజన, ఇందూజ, శృతి, శ్రీజ మనీషా, మమత, అపర్ణ, స్రవంతి, ప్రత్యూష, రాజ్యలక్ష్మి, మమత, సహస్ర తదితరులు పాల్గొన్నారు.



## అడ్డగుట్ట డివిజన్లో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 29.. తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అడ్డగుట్ట తెదేపా నాయకుడు ఇ. చందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.నాగేష్,పి. నరసింహ,.నటరాజ్, బాల్రాజ్ జి.బాలయ్య భాస్కర్ భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మీయ మహిళా మండలి... ప్రఫుల్లా మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 29 ...తార్నాక స్ట్రీట్ నెంబర్ 1 లో ఆత్మీయ మహిళా మండలి ప్రఫుల్ల మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 45 సంవత్సరాలుగా చలివేంద్రం ఏర్పాటు చేసి చల్లటి మజ్జిగ పంపిణీ మండే ఎండలలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ లక్కరాజు నిర్మల నరసింహారావు చలివేంద్రియాన్ని ప్రారంభించి చల్లటి మజ్జిగను పంపిణీ చేశారు.అనంతరం ఉగాది సందర్భంగా అందరికీ కొత్త వస్త్రాలను అందించారు. ప్రతి సంవత్సరము మాదిరిగానే ఈ సంవత్సరము కూడా చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమం, చలివేంద్రం ఉంటుందని చెప్పారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల నరసింహారావు ప్రత్యూష ఓ ప్రకాష్, నాగటి చంద్రం, రమ లత వీణ వాణి తదితరులు పాల్గొన్నారు.



## అందెల శ్రీరాములు యాదవ్ వ్యాఖ్యలపై భగ్గుమన్న గులాబీ శ్రేణులు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 29 ...బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంటి పన్ను విషయంలో రాద్ధాంతం చేస్తూ మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పై మతి తప్పి అవగాహన రాహిత్యంతో చేసిన కారు కూతలను ఖండించిన గులాబీ శ్రేణులు...అమావాస్య చంద్రుడిలా శ్రీరాములు యాదవ్ చేస్తున్న వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని, వాట్సాప్ యూనివర్సిటీ కి అలవాటు పడ్డ ఈ బీజేపీ అంధ భక్తులకు జ్ఞానోదయం కలిగి ప్రజాస్వామ్య పద్ధతిలో మాట్లాడాలని గులాబీ శ్రేణులు హితువు పలికారు..భవిష్యత్తులో ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు..8 ఎంపీలు గెలిచిన బిజెపి రాష్ట్రానికి బడ్జెట్లో శూన్య హస్తాలు గా మిగిల్చారని ఎద్దేవా చేశారు.



## ముస్లిం మైనార్టీలను ఆదుకుంది బిఆర్ఎస్ పార్టీ నే విందు ఇచ్చి తోఫా మరచిన కాంగ్రెస్

మిర్యాలగూడ, మార్చి 29:- (వార్త మిర్రర్) కేసీఆర్ ప్రభుత్వం మైనారిటీలకు రంజాన్ తోఫా ఇచ్చి విందు నిర్వహించిందని కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చెయ్యి చూపిందని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆరోపించారు. శనివారం సాయంత్రం స్థానిక అరాఫత్ (చిన్న) మస్జిద్ లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఆఖరి నిమిషంలో విందు ఇచ్చి తోఫా ఇవ్వలేదని విమర్శించారు. అదేవిధంగా తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో రూ. 4కోట్ల రూపాయలు ఈద్గా, ఖబరస్థాన్ లకు కేటాయించానని, ముస్లిం లందరూ వస్తే ఎమ్మెల్యేని అడుగుదామన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ మైనారిటీలకు మంత్రి పదవి ఇచ్చిందని కాంగ్రెస్ ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. బిఆర్ఎస్ మైనారిటీల సంక్షేమానికి పాటుపడిందని పాటు పడుతుందని, గంగా జమున ఆచారాన్ని కొనసాగిస్తుందని, రంజాన్ శుభాకాంక్షలు ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి తెలిపారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు ఎ.అమరేందర్ రెడ్డి, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు, ముస్లిం నాయకులు మొహసిన్ అలీ, ఇలియాస్, షోయబ్ పాల్గొన్నారు.



## తొమ్మిదో సారి అధ్యక్షునిగా ములాసపు రాజన్న ఏకగ్రీవంగా ఎన్నిక.

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 29

జగిత్యాల సుతారి గుత్తేదారు భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తొమ్మిదోసారి సుతారి గుత్తేదారు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షునిగా ములాసపు రాజన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1988వ సంవత్సరం నుండి 37 సంవత్సరాలుగా నాలుగు పర్యాయాలు గౌరవాధ్యక్షునిగా, తొమ్మిది సార్లు అధ్యక్షునిగా సంఘానికి సేవలందిస్తున్నారు. గౌరవ సభ్యుల మద్దతుతో, సలహాలతో, సూచనలతో ముందుకు వెళ్తూ సంఘ భవన నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగింది. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారంతో ఫస్ట్ ఫ్లోర్ స్లాబ్ వేసుకోవడం జరిగింది.. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సహకారంతో గోడల పని జరుగుచున్నది. నూతన కమిటీ అధ్యక్షులు ములాసపు రాజన్న, లీగల్ అడ్వైజర్ గా రాచకొండ రామన్న, గౌరవ సలహా దారులుగా తూ%శీ% భీమయ్య, బొక్కల నర్సయ్య, జిల్లాల పెద్దన్న, చిట్ల శ్రీనివాస్, జిల్లాల ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా భారతపు శ్రీనివాస్, దన్నపునేని చంద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బండారి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా గోలి గంగారాం, సంయుక్త కార్యదర్శిగా భారతపు రమేష్, ప్రచార కార్యదర్శిగా గోలి రవి, కోశాధికారిగా దయ్యాల రాజేశం, ఉపకోశాధికారిగా గంగం లచ్చం, డైరెక్టర్లుగా బక్కశెట్టి రాజరెడ్డి, జిల్లాల రవి, ఓడ్నాల రాజన్న, కూసరి రాజన్న, గోనె లక్ష్మణ్, వేల్పుల దుర్గయ్య, బేతి రాజన్న, బూసి రాకేష్, భారతపు రాజన్న, దయ్యాల రాజం, సంఘం కార్యాలయం చిరునామా, బైపాస్ రోడ్, విద్యానగర్, జగిత్యాల.

# ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను, పెండింగ్ లో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలి..

**చౌటుప్ప ల మండలాన్ని కరువు మండలముగా ప్రకటించాలి..**

**చౌటుప్పల మండలానికి బస్వాపురం రిజర్వాయర్ నుంచి సాగు త్రాగునీరు అందించి మండల ప్రజలను రైతులను ఆదుకోవాలి..**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ డిమాండ్..**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 29

ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని, చౌటుప్పల్ మండల కేంద్రంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. వినతి పత్రం లో రైతులకు బస్వాపురం రిజర్వాయర్ నుంచి రైతులను ప్రజలను ఆదుకోవాలని తక్షణమే రాష్ట్ర బడ్జెట్ ప్రకటించి నిధులు కేటాయించాలి చౌటుప్పల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జాంగిర్ మాట్లాడుతూ అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, రెట్టింపు పెన్షన్, ప్రతినెలా ప్రతి మహిళకు 2500/- రూపాయలు, ఇంటర్ పైబడిన విద్యార్థినిలకు స్కూటీలు, రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని అన్నారు. చౌటుప్పల్ మండలంలోని లావణ్య పట్టాలు పట్టా భూములు ధరణి నిషేధం జాబితాలో ఉన్నందున రైతులు చాలా ఇబ్బంది గురవుతున్నారు రైతులకు ఈ సమస్య తక్షణమే పరిష్కరించాలి మందోళ్ల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెం(458)(327)(289) మందోళ్ల గూడెం, సింగరాయి చెరువు ఈ నిరుపేద రైతులకు భూ సమస్య పరిష్కరించి పాస్ బుక్కులు ఇవ్వాలని కోరుతున్నాము. చౌటుప్పల్ లో ఉన్న వంద పడకల హాస్పిటల్ ని పూర్తి చేయాలి మండలానికి సాగు త్రాగు నీరు పాలమూరు రంగారెడ్డి గోదావరి కృష్ణ జలాలను అందించాలి ఫిలాయి పెల్లి కాల్వ నుండి పిల్ల కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపాలి ఎండిన పంటలకు నష్టపరిహారము వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కనీసం మద్దతు ధర కల్పించాలి కింటాలుకు వరి ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలి రైతందానికి రెండు లక్షల పైనున్న రుణమాఫీ చేయాలి జాతీయ గ్రామీణఉపాధి పథకంలో పని కో రిన అందరికీ పని కల్పించాలి రోజుకు ఎనిమిది వందలు దినసరి కూలీ ఇవ్వాలి అరులైన పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంవత్సరానికి 12,000 ఇవ్వాలి అరులైన పేదలందరికీ ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు రాజీవ్ వికాస్ పథకం మంజూరు చేయాలి గ్రామాలలో మంచినీరు కరెంట్ సమస్యలు అండర్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం మౌలిక వసతులు కల్పించాలి ప్రజా పంపిణీ ద్వారా 14 రకాల నిత్య నిత్యవసర వస్తువులను అందించాలి మధిర తండాలలో నూతన రేషన్ షాపులను ప్రారంభించాలి స్థానిక పరిశ్రమలలో వెదజల్లే వ్యర్థాలను వాయు కాలుష్యాన్ని అరికట్టాలి స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి గతంలో లేవట్ 10% భూములు గ్రామపంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయాలి గ్రామకంఠం ప్రభుత్వ భూములను అన్యాకాంతం కాకుండా కాపాడాలి పై సమస్యలన్నీయు సిపిఎం పోరు యాత్ర ద్వార గుర్తించిన స్థానిక సమస్యలు మహాధర్నా ద్వారా సమస్యలన్నీటిని వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాముఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాష,రాగిరి కిష్టయ్య,మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి,తడక మోహన్,చింతల సుదర్శన్, బోయ యాదయ్య,మండల కమిటీ సభ్యులు కొండే శ్రీశైలం, పొట్ట శ్రీను, పల్లె మధు, కృష్ణ,బోధస్ వెంకటేష్,డివైఎఫ్ఐ సుజిత్,ఎస్ఎఫ్ఐ శ్రీను, రాపోల్ పద్మ, ఎలక రాజు సత్తమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రం లో అభివృద్ధి పనులు నడుస్తున్నాయి

## -పెంచిన ఇంటి పన్నుల విషయాన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా కొండా విశ్వేశ్వర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 29 ...

మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి చారి మరియు ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేద ప్రజలపై పెంచిన ఇంటి పన్నుల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ మూడో రోజు రిలే నిరాహార దీక్ష కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కొనసాగించారు వారికి మద్దతుగా శనివారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి దీక్ష శిబిరానికి విచ్చేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీసారని, కేవలం కేంద్ర ప్రభుత్వా నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. గ్రామపంచాయతీలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు అమృత్ మిషన్ నిధులతో అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం పన్నుల పెంపు కారణంగా సామాన్య ప్రజలకు భారం కలిగించడంతోపాటు మధ్యతరగతి కుటుంబాల జీవితాలలో తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. వెంటనే పన్నుల పెంపును వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాక ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పేద ప్రజలను ఇబ్బందులు పెట్టిన కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ



కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం , అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్లు, మాజీ కార్పొరేటర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, మాజీ ప్రధాన కార్యదర్శులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, బీజేవైఎం నాయకులు మరియు పలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వాటర్ పేరుతో అక్రమ దందాలు

**ప్రజల ప్రాణాలకు రక్షనేది**

**- ఎండలు మండుతున్నవేళ పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న వాటర్ ప్లాంట్లు**

**- మినరల్ వాటర్ పేరిట అక్రమ దందా**

**- ప్రజల ప్రాణాలతో చెలగాటం కనిపించని బిఐఎస్ ప్రమాణాలు**

**- అధికారుల తనిఖీలు శూన్యం**



కల్వకుర్తి మార్చ్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:- మండుచున్న ఎండలతో పట్టణాల నుండి పల్లెల వరకు మినరల్ వాటర్ వినియోగం పెరిగిపోయింది. ప్రజలు తాగే నీరు ఎంతవరకు సురక్షితమనే పరిస్థితి నెలకొంది దీనిని ఆసరాగా చేసుకుని మార్కెట్ లో మినరల్ వాటర్ పేరిట అక్రమార్కులు అక్రమ దందాలకు తెరలేపారు. ప్రతి వీధిలో ఐదు నుంచి పది వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ప్రమాణాలను పరీక్షించాల్సిన అధికారులు నిద్రవస్తాలో జోకుతున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అపరిశుభ్రంగా ఉన్న ప్లాస్టిక్ ట్యాంకుల్లో నీటిని నిలిపి సరఫరా చేస్తున్న వాటర్ ప్లాంట్ నిర్వాహకులుఎండలు మండుతున్న వేళ పట్టణాలు,పల్లెల్లో నీటి శుద్ధి పేరిట విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న వాటర్ ప్లాంట్ల దందాలు మొదలయ్యాయి. ప్రజలు త్రాగేనీటి నాణ్యతను పరిశీలించాల్సిన అధికారుల నిఘా లేకపోవడంతో వాటర్ ప్లాంట్ నిర్వాహకుల అక్రమాలు అధికమైన్నాయి. ప్లాంట్ యజమాన్యులు బ్యూర్ ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) నిబంధనలు పాటించకుంనే మినరల్ వాటర్ పేరుతో మాయాజాలం చేస్తూ అపరిశుభ్రమైన నీటిని విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే నీటి వ్యాపారానికి కళ్లెం వేయాల్సిన స్థానిక సంస్థలు, ఫుడ్ సేఫ్టీ తనిఖీ అధికారుల జాడేలేదు. పట్టణాలు, గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్స్ పుట్టగొడుగుల పిలుస్తున్నా అధికారుల కంటికి కనబడడం లేదంటే వారి పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఏప్రిల్ మే మాసాలలో త్రాగునీటి వినియోగం అధికంగా ఉండనుండగా ఇప్పటి నుంచే అధికారుల తనిఖీలు మినరల్ వాటర్ పేరిట సాగుతున్న అక్రమ దందాలకు కళ్లెం వేసి ప్రజా ఆరోగ్యానికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.పాటించని నిబంధననిబంధనల ప్రకారం వాటర్ ప్లాంట్ లలో ఎయిర్ కండిషనర్ తో పాటు కెమికల్ ల్యాబ్, మైక్రో బయాలజీ ల్యాబ్, ఫిల్లింగ్ గది, డి ఐ ఎస్ నిబంధనలకు అనుగుణంగా ప్లాంట్ అంతా స్టెయిన్ లెస స్టీల్ తో ఉండాలి. ఇవే కాకుండా అధికారులు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆయా ప్లాంట్లలో నీటి నమూనాలను సేకరించి పలు రకాల పరీక్షలు నిర్వహించాలి. సంతృప్తికరంగా ఉంటేనే లైసెన్స్ ఇవ్వాల్సి ఉంటుంది. ప్లాంట్ నిర్వహణతో పాటు ప్యాకెట్లు, బాటిళ్లకు ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అధికారులు ఇవేమీ పట్టించుకోకపోవడం గమనార్హం వాటర్ ప్లాంట్ల తనిఖీ లేవిబోరు నీటిని ట్యాంకుల్లోకి పంపి క్లోరినేషన్ చేయాలి. కొంత సమయం తర్వాత సాండ్ ఫిల్టర్ లో శుభ్రం చేయాలి. మినరల్స్ ను జత చేసి ఓజోనైజేన్ జలపాలి. అల్ట్రా వయోలేట్ రేడియేషన్ ద్వారా శుద్ధి చేసిన నమూనాలు తీయాలి. వాటిని మైక్రోబయాలజీ కెమిస్ట్రీ ప్రయోగశాలలో పరీక్షించాలి ఆ తర్వాత క్యాన్ లోకి, బాటిల్ లోకి తీసుకోవాలి. ప్రమాణాలను పాటించని ప్లాంట్ల పై 1954 చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలి. మూడు నెలలకు ఒకసారి ప్లాంట్లను తనిఖీ చేసి గుర్తింపు లేని వాటిని రద్దు చేయాల్సి ఉంది కానీ ఫుడ్ ఇన్స్పెక్టర్ మున్సిపల్,గ్రామ పంచాయతీ అధికారులు ఎక్కడ కూడా ఈ ప్రమాణాలను పరిశీలించిన దాఖలాలు లేవు. త్రాగేనీరు తియ్యగా రుచిగా ఉంటే చాలా...రంగులేని నీరు కాస్త తీయగా





ఉంటే చాలనే ఉద్దేశంతో మినరల్ వాటర్ ప్లాంట్లను నడిపిస్తున్నారు నిబంధనల మేరకు నీటిని శుద్ధి చేయకుండానే అమ్మకాలు చేస్తున్నారు. బాటిల్ నీటిని కొన్న రెండు రోజుల్లోనే అందులో చిన్న చిన్న క్రీములు తయారవుతున్నాయి. ఈ నీటిని త్రాగడం ద్వారా అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నాయని వైద్య నిపుణులు చెప్తున్నారు కలరా, టైఫాయిడ్, చర్మవ్యాధులతో పాటు అనేక వ్యాధులు వచ్చే అవకాశాలు ఉందంటున్నారు. నిర్వహణ లోపంతో మిషన్ భగీరథ మీరు కూడా కలుషితమేప్రజల దాహాన్ని తీర్చే ప్రధాన లక్ష్యంతో అన్ని రకాల పరీక్షల తరవాత పంపిణీ చేస్తున్న మిషన్ భగీరథ నీరు కూడా నిర్వహణ లోపంతో కలుషితమవుతుందనే వార్తలు గుప్పుమంటున్నాయి. మిషన్ భగీరథ నీరు పైపులు పగలడంతో నీరు కలుషితం అవుతున్న సంఘటనలు నిత్య కృత్యమైనాయి. అలాగే నీటి రంగు మారడం, వాసన రావడం వంటి సమస్యలతో ప్రజలు మినరల్ వాటర్ ప్లాంట్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇంక స్థానికంగా వెలసిన మినరల్ వాటర్ ప్లాంట్లలో శుద్ధి చేస్తున్న నీటిని అధికారులు పరీక్షించారా లేదో తెలుసుకోండి. అధికారులు సర్టిఫైడ్ చేసిన మినరల్ వాటర్ ప్లాంట్స్ లో నీరు తాగడం అనుకూలమైనది. అయితే త్రాగునీటి వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలి లేదంటే అనారోగ్యానికి గురికావలసి ఉంటుంది. వాటర్ ప్లాంట్ల పై పర్యవేక్షణ పెంచాలినీటి సిద్ధి పేరుతో వ్యాపారం సాగిస్తున్న వాటర్ ప్లాంట్లను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు ఒక్కసారైనా తనిఖీలు చేసిన పాపాన పోలేదు. మినరల్ వాటర్ బాటిల్స్ నీటితో రెండు మూడు రోజులు ఉంచితే నాచు పురుగులు ఏర్పడుతున్నాయి. గ్రామాలలో ఇష్టానుసారంగా ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వాటర్ ప్లాంట్ లపై చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చే అందుకు సురక్షితమైన నీటిని అందించేలా అధికారులు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయం పై వార్త మిర్రర్ ప్రతినిధి ఫుడ్ కమిషన్ చైర్మన్ కి చరవాణి ద్వారా వివరణ అడగగా స్పందిస్తూ అలాంటి ప్లాంట్ల పై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



# సంస్థాన్ లో ఏ మహబూబియా మజీద్ లో ఘనంగా ఇఫ్తార్ విందు

**ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే గారికి ధన్యవాదములు.. ఎండి హాశం**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఏ మెహబూబియా(ఏక్ మినార్) మజీద్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన, ఇఫ్తార్ విందు కార్యక్రమంలో గ్రామ ప్రజలు మైనార్టీ సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు, మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి హాశం మాట్లాడుతూ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఇఫ్తార్ విందులో పాల్గొన్న పోలీస్ సిబ్బందికి, తాసిల్దార్ కార్యాలయ సిబ్బందికి, గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, మజీద్ కమిటీ సభ్యులు ఇఫ్తార్ విందులో పాల్గొన్న స్థానిక ఎస్సై జగన్ ను ఘనంగా సన్మానించారు,ఇఫ్తార్ విందు కార్యక్రమంలో హుస్సేన్ షరీఫ్, గౌస్ మొద్దీన్ ఖురేషి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రహీం షరీఫ్, మందుగుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, నాగరాజు, అసిఫ్ అయాన్, జాంగిర్ షరీఫ్, హర్షద్, ఫిరోజ్, హమ్మద్ఆమెన్, తదితరులు పాల్గొన్నారు



# చింతల రజనీకాంత్ గుప్తా ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 29 ...

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల రజనీకాంత్ గుప్తా ఆధ్వర్యంలో సాహెబ్ నగర్ దుర్గాస్థలి శ్రీ ఉమారామలింగేశ్వరా స్వామి వారి దేవాలయం వద్ద శనివారం అమావాస్య సందర్భంగా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం జరుపబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ అన్నదాన కార్యక్రమానికి విచ్చేసి పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్,ఇంటర్నేషనల్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ కొత్త మాస్ కిరణ్ కుమార్ గుప్తా, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా కోశాధికారి సునీల్ కుమార్, వనస్థలిపురం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు సిటీ మొబైల్స్ అధినేత సతీష్ కుమార్ గుప్తా, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వనస్థలిపురం డివిజన్ జనరల్ సెక్రెటరీ అభిషేక్ కుమార్, దాతలు వేణు గోపాల్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కోశాధికారి మహేష్ కుమార్ గుప్తా,లోకేష్, హర్షిత్, లక్ష్మణ్ గౌడ్, నరేందర్ గౌడ్ తదితరులున్నారు.



# శ్రీ గ్రీన్ వుడ్ హైస్కూల్లో ముందస్తు ఉగాది సంబరాలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 29

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో ఉగాది ముందస్తుగా సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. క్లాసులన్నీ నిత్య నూతనాలతో మామిడాకులతో అలంకరించుకుని వివిధ రకాల పుష్పాలతో పాఠశాల ముందు ముగ్గులు వేసుకున్నారు. ఉగాది పచ్చడి చేసుకొని ఆత్మీయతను పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహేష్ రెడ్డి ఉగాది ప్రాముఖ్యతను గురించి పిల్లలకు, ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఉగస్య ఆది అనేదే ఉగాది. “ఉగ” అనగా నక్షత్ర గమనం - జన్మ - ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, ‘యుగం’ అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయనదే సంవత్సరాది. ఉగాది - వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయం కాలాది త్రికాలములకు ఉషాదేవతయే మాతృస్వరూపం. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడే అనగా ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణైతికంగా చెప్పబడింది. ఆరు రుచులతో కలయికతో ఏర్పడిన పచ్చడి ప్రాముఖ్యతను కూడా వివరించారు. అనంతరం ఉగాది పచ్చడి మరియు ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహేష్ రెడ్డి, డైరెక్టర్ కాకరా శ్రీనివాసరెడ్డి, యజ్ఞశ్రీ, అనిత హెడ్మాస్టర్ రాజేష్,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు పిల్లలు పాల్గొన్నారు.